


శనివారం 28-2-2026 | పేజీలు: 16


# గిరిజన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 27,( ప్రజా జ్యోతి)**

జిల్లాలో షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ) ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడా లని జాతీయ ఎస్టీ కమిషన్ స భ్యులు జాటోత్ హుస్సేన్ నా యక్ అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం రాత్రి కలెక్ట రేట్ సమావేశ మందిరంలో వి విధ శాఖల అధికారులతో ఆ యన సమీక్షా సమావేశం ని ర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడు తూ, ఎస్టీల సామాజిక, ఆర్థి కాభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులు ప్ర త్యేక శ్రద్ధ వహించాలని సూ చించారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వస తులు కల్పించి, నాణ్యమైన విద్యా బోధనతో పాటు పో షకాహార భోజనం అందించా లని పేర్కొన్నారు. మారు మూ ల గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, విద్య, వై ద్య, రవాణా సదుపాయాల ల భ్యతపై అధికారులను ఆరా తీశారు. ప్రతి తాండాకు త్రీ- ఫే జ్ విద్యుత్ సరఫరా చేయాల ని, గిరిజన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి సమ స్య లను స్థానికంగానే పరిష్క రిం చాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి తాండాకు స్వచ్ఛమైన త్రాగునీరు అందే లా చర్యలు తీసుకోవాలని ఆ దేశించారు. ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వినియో గించడంతో పాటు, గిరిజనుల అటవీ సంబంధిత పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

# గిరిజన గురుకులంలో జాతీ యు ఎస్టీ కమిషన్ సభ్యుల ఆకస్మిక తనిఖీ

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షే మ గురుకుల బాలుర జూని యర్ కళాశాలను జాతీయ ఎ స్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలను స్వ యంగా అడిగి తెలుసుకున్నా రు. వసతి గృహ గదులు, వం టశాల, భోజనశాల, పరిసరా లను పరిశీలించిన ఆయన, వి ద్యార్థులకు అందుతున్న మౌ లిక సదుపాయాలు, ఆహారం, పరిశుభ్రతపై అసంతృప్తి వ్య క్తం చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించ కపోవడం, వంటశాల పరిస రాలు అపరిశుభ్రంగా ఉండ టంపై సంబంధిత అధికారు లను నిలదీశారు. విద్యార్థుల కు సరిపడా మౌలిక సదు పా యాలు కల్పించకపోవడం వ ల్ల వారు ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొన్నారు. సమస్య లను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, గురుకులాల్లో నిబంధనల ప్ర కారం అన్ని వసతులు కల్పిం చాలని అధికారులను ఆదేశిం చారు. గిరిజన విద్యార్థుల భవి ష్యత్తుతో ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, అలస త్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని క మిషన్ సభ్యులు హెచ్చరిం చారు.



# ఫస్ట్ ఇన్ మ్యాథ్స్ పైలెట్ ప్రాజె క్టును ప్రారంభించిన జిల్లా కలె క్టర్ రాజర్షి షా

## విద్యార్థుల్లో గణిత భయం పో గొట్టి, ఆసక్తి పెంపొందించడమే ప్రధాన లక్ష్యం



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంలోని బాలక్ మం దిర్ ఉన్నత పాఠశాల, ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశా లలో 'ఫస్ట్ ఇన్ మ్యాథ్స్' పేరు తో వినూత్న పైలెట్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్ర వారం ప్రారంభించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గణితం పట్ల విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తొలగించి, ఆసక్తిని పెంపొం దించడం ఈ కార్యక్రమం ప్రధా న ఉద్దేశ్యమని తెలిపారు. గణితం ఒక క్లిష్టమైన విష యం కాదని, సరైన పద్ధతిలో నేర్పితే అది అత్యంత ఆసక్తి కరమైన, ఉపయోగకరమైన శాస్త్రమని పేర్కొన్నారు. వి ద్యార్థులు లెక్కలను కేవలం పరీక్షల కోసం కాకుండా, జీవి త నైపుణ్యాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఫస్ట్ ఇన్ మ్యాథ్స్ కార్యక్రమం ద్వారా సంకలనం, వ్యవకల నం, గుణకారం, భాగహారం వంటి ప్రాథమిక గణిత అం శాలను డిజిటల్ విధానాలు, ఆటల రూపంలో బోధించను న్నట్లు ఆయన వివరించారు. ముఖ్యంగా 6వ, 7వ, 8వ త రగతి విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఈ శిక్షణను రూపొం దించామని తెలిపారు. నెల రో జుల పాటు ప్రయోగాత్మకంగా అమలు చేయనున్న ఈ పైలె ట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, జిల్లాలోని మరిన్ని పాఠశాలల కు విస్తరించేలా చర్యలు తీసు కుంటామని కలెక్టర్ స్పష్టం చే శారు. ఈ కార్యక్రమం విద్యా ర్థుల్లో సృజనాత్మకతను పెం చి, లెక్కలపై పట్టు సాధించేం దుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏఎంఓ లక్ష్మణ్, అ సిస్టెంట్ ఏఎంఓ అజయ్, కా ర్యక్రమ నిర్వాహకులు నిఖిల్, పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సిఎంపీఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచౌరి సేవలు అమోఘం

**ఘనంగా రీజినల్ కమిషనర్ హరి పచౌరి కి ఆత్మీయ పదవీ విరమణ సన్మానం**



**మంచిర్యాల, 27,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సిఎంపీఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచౌరి సేవలు అమోఘం మని వక్తలు కొనియాడారు . కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ( సిఎంపీఎఫ్) గోదావరిఖని ప్రాంతీయ కమిషనర్× గా దీర్ఘకాలం సేవలందించి ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న రీజినల్ కమిషనర్ హరి పచౌరికి సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బీఎంఎస్) ఆద్వర్యం లో ఘనంగా ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలు సభను శుక్రవారం నిర్వహించారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో హరి పచౌరి దంపతులను బొకేలు ఇచ్చి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (బీఎంఎస్) ప్రతినిధులు ఎం. రమాకాంత్, పులి రాజారెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు సింగరేణి పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ, హరి పచౌరి తన పదవీకాలంలో వేలాది ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ముఖ్యంగా పెన్షనర్లకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సమస్యల పరిష్కారంలో ఆయన సేవలు ప్రశంసనీయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా హరి పచౌరి తన కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షిస్తూ సభికులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సింగరేణి పెన్షనర్లకు అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ చేస్తున్న సిఎంపీఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచౌరి 1,మార్చి 1966 లో ఫకీర్‌పల్లి, ఈలాన్ జిల్లా (ప్రస్తుత అగ్రా జిల్లా) పుట్టారు . డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ఇంగ్లీష్, హిందీ లో విద్యను అభ్యసించారు . తల్లి, తండరులు లేట్ చంద్రమా పాండే , రామ్ ప్రసాద్ పాండే లు, భార్య డా. అమితా పాచౌరి (పీహెచ్‌డీ కెమిస్ట్రీ), బలాఘాట్ పాలిటెక్నిక్ కాలేజీలో మాజీ అధ్యాపకురాలు కాగా ,పిల్లలు ఒక కుమార్తె (వివాహిత), ప్రస్తుతం అమెరికాలో నివాసం ఉంటున్నారు . సిఎంపీఎఫ్ సంస్థలో 12, డిసెంబర్ 1988 లో జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ గా చేరి రిటైర్మెంట్ సమయంలో రీజినల్ కమిషనర్ గా ఉన్నత పదవి ని పొందారు .మొత్తం 37 సంవత్సరాలు సేవా కాలంలో సేవలందించారు. బిలాస్పూర్, నాగ్‌పూర్, జబల్‌పూర్, అసన్సోల్, ధన్‌బాద్, పాంచీ, హైదరాబాద్, గోదావరిఖని, కోటగూడెం, తాల్చేర్, సంబల్పూర్ ప్రాంతాల్లో తన ఉద్యోగాన్ని కొనసాగించారు .ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు భువనేశ్వర్లక్ష్మారెడ్డి (బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ బి.ఓ.టి, సిఎంపీఎఫ్), గోవర్ధన్ (ఏసీ, సిఎంపీఎఫ్), పులి రాజారెడ్డి, ఎం. రమాకాంత్, రవీందర్ రావు, పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అండ్ ప్రధాన కార్యదర్శి, ఎస్‌సీఎంకేఎస్ అధ్యక్షుడు అండ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి సతయ్య, శరంగపాణి, కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, శ్రీధర్ రెడ్డి, బీఎంఎస్ నాయకులు సహా దాదాపు 150 మంది ప్రతినిధులు, సిఎంపీఎఫ్ సిబ్బంది హాజరయ్యారు.

# హబ్ హైదరాబాద్‌లో నిర్వహించిన 'కల్పన షీ ఫర్ స్టెమ్' కార్యక్రమం

**మంచిర్యాల గురుకుల విద్యార్థినుల ప్రతిభకు ఘనత**

**అభినందనలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగ శర్మ**

**మంచిర్యాల, 27,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి వేదికపై తమ ప్రతిభను నిరూపించి ఘన విజయాలు సాధించారు. ఈనెల 26 న హైదరాబాద్‌లోని టి- హబ్ హైదరాబాద్ లో 'కల్పన షీ ఫర్ స్టెమ్' (కల్పన షే ఫర్ స్టమ్ ) కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన "లార్జ్ ఎకోసిస్టమ్ ఈవెంట్" లో కళాశాల విద్యార్థినులు విశిష్ట అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల విద్యార్థిని డి. శ్రీయ గోల్డ్ అవార్డ్‌తో పాటు 10 వేల స్కాలర్షిప్ ను పొందగా, మరో విద్యార్థిని ఎం. సౌందర్య సిల్వర్ అవార్డ్‌తో పాటు .5 వేల స్కాలర్షిప్ ను సాధించారు. అదేవిధంగా కళాశాలకు చెందిన మరో ఆరుగురు విద్యార్థినులు గోల్డ్ మెడల్స్ పొందడం విశేషంగా నిలిచింది. ఈ లార్జ్ ఎకోసిస్టమ్ ఈవెంట్‌లో పాల్గొన్న విద్యార్థినులందరికీ నిర్వాహకులు పాల్గొనిన సర్టిఫికెట్లు (పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు) అందజేశారు. విద్యార్థినులతో పాటు ఈ కార్యక్రమానికి మెంటర్స్‌గా హాజరైన ఉపాధ్యాయులు ఈ. శైలజ, జి. సంధ్యారాణి లకు కూడా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమేటిక్స్) రంగాల్లో మహిళా విద్యార్థినుల ప్రోత్సాహానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల విద్యార్థినులు సాధించిన విజయాలు కళాశాలకే కాకుండా మంచిర్యాల జిల్లాకు గర్వకారణంగా నిలిచాయి. మంచిర్యాల మహిళా గురుకుల కళాశాల లో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థినుల ప్రతిభకు ఘనత ఈవెంట్ లో పాల్గొన్న విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ కూడా అందజేశారు. మెంటర్స్ గా వ్యవహరించిన అధ్యాపకులు ఈ . శైలజ మరియు జి . సంధ్యారాణి వీరు కూడా సర్టిఫికెట్స్ అందుకున్నారు. వీరందరికీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగ శర్మ అభినందనలు తెలిపారు.





# సర్పంచ్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ

**పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి. 27:ప్రజాజ్యోతి.** పెంచికల్ పేట్ మండలంలోని దరోగపల్లి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ మరియు కామాటి లకు గౌరవ వేతనం చెల్లించిన దరోగపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి-హరీష్. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో వీరి పాత్రను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు.

# పేదల గృహా కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం : గురునులే నారాయణ



**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలం సోనాపూర్ గ్రామంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పుల కృష్ణా నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహ ప్రవేశ మహోత్సవం మరియు సత్యనారాయణ స్వామి వ్రత శుభకార్యము ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గురునులే నారాయణ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను మరింత వైభవంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా గురునులే నారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అమలు చేసిన గృహ నిర్మాణ పథకాల ద్వారా సామాన్య ప్రజలకు విశేష ప్రయోజనం చేకూరిందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీ సంకల్పమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సంక్షేమానికి ప్రతీకగా నిలిచిందన్నారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన ఉప్పుల కృష్ణా కుటుంబ సభ్యులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఇల్లు సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. గ్రామస్థుల సమక్షంలో ఆధ్యాత్మిక వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గురునులే మెంగజి, మాజీ సింగిల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, బంబారా సర్పంచ్ బెండరే కృష్ణాజీ, పందిర్ల గుండయ్యా, మండోకర్ మల్లయ్య, సామల రమేష్, సెల్వట్ కార్ పెట్టు, డికొండ మహేష్, శీను, తిరుపతి, పాషా మహిబూబ్ షేక్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ధర్మారంలో అఖండ భజన కార్యక్రమం

**జన్నారం,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం ధర్మారం గ్రామంలో లోక కళ్యాణార్థం చెన్నూరు కు చెందిన చిలువేరు శంకర్ దాస్, విజయలక్ష్మి ల అధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమం శుక్రవారం ప్రారంబించారు. శుక్రవారం ఉదయం పది గంటల నుంచి శనివారం ఉదయం పది గంటల వరకు అఖండ భజన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వొల్లాల నర్సగౌడ్ తెలిపారు. ధర్మారం గ్రామానికి చెందిన హనుమాన్ చాలిసా భక్త బృందం తో 24 గంటల భజన కార్యక్రమం ఉంటుందని, వీరితో పాటుగా పరిసర గ్రామాల భజన పరులు హాజరయినట్లు నర్సగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భజన కార్యక్రమంతో అధ్యాత్మిక సందడి ' నెలకొంది.

# ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు






**మంచిర్యాల, 27,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను అరికట్టాలని డీసీపీలు, ఏసీపీలు అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్అలైవ్' రెండో విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల , పెద్దపల్లి జోన్ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, వ్యాన్, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించారు . సీపీ ఆదేశాల మేరకు డీసీపీలు, ఏసీపీలు, సీఐలు కంటి వైద్య శిబిరాలను నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ముఖ్యంగా కొంతమందికి కలర్ బ్లైండ్ సమస్య ఉండడం, వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు మందగించడం వంటి సమస్యలు ఎదురవుతాయన్నారు. అలాంటి వారు కంటి పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స పొందాలని సూచించారు. డ్రైవర్లకు కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవసరమని పేర్కొన్నారు.కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. మంచిర్యాల , పెద్దపల్లి జోన్ల వ్యాప్తంగా వ్యాన్,లారీ,ఆటో, టాక్సీ డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడంతో పాటు తగిన చికిత్సను కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించబడుతాయని వివరించారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను గౌరవించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ , ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని, వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని సూచించారు.అలాగే బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని డీసీపీలు,ఏసీపీలు అన్నారు. ఈ శిబిరం ద్వారా సుమారు 300 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రమాదరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు కోరారు.

# అరైవ్అలైవ్' రెండో విడతలో పోలీస్ డ్రైవర్లకు కంటి వైద్య శిబిరం



**మంచిర్యాల, 27,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ సహకారంతో 'అరైవ్అలైవ్' రెండో విడత కార్యక్రమంలో భాగంగా పోలీస్ డ్రైవర్ల కోసం ప్రత్యేక కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహనదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న పోలీస్ శాఖ తమ సిబ్బంది ఆరోగ్యంపై కూడా సమాన శ్రద్ధ చూపుతోంది. రోజువారీ విధుల్లో వాహనాలు నడిపే పోలీస్ డ్రైవర్లకు స్పష్టమైన కంటి చూపు అత్యంత అవసరమైనందున ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, సిబ్బంది ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా కంటి చూపును పరీక్షించుకోవాలని సూచించారు.గతంలో వాడుతున్న కళ్ల అద్దాలు ఉంటే వాటిని పరిశీలించి అవసరమైతే మార్చుకోవాలని , కంటి చూపుతో పాటు ఇతర కంటి సమస్యలు కూడా ఉండే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు."రోడ్డు భద్రతలో డ్రైవర్ల కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని, కంటి చూపు సరిగా ఉన్నవారే సమర్థవంతమైన సేవలు అందించగలరు" అని అన్నారు.వైద్య శిబిరానికి సహకరించిన లయన్స్ క్లబ్ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ డ్రైవర్లకు నిపుణులైన వైద్యులచే సమగ్ర కంటి పరీక్షలను నిర్వహించారు . చూపు సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కళ్ల అద్దాలు అందజేశారు. అధిక స్థాయి కంటి సమస్యలు గుర్తించిన సిబ్బందిని మెరుగైన చికిత్స కోసం ప్రత్యేక కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ స్వయంగా సిబ్బందికి కళ్ల అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బందిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, డాక్టర్ దుర్గ ప్రసాద్,ఆర్ఐలు శేఖర్,పెద్దన్న,మల్లేశం, వింగ్స్ ఇన్స్పెక్టర్లు బాబురావు,రమేష్ బాబు,శ్రీనివాస్, భీమేష్,సీసీ హరీష్, రాజేందర్,లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ మల్లికార్జున్, జోన్ చైర్మన్,సీనియర్ సభ్యులు రాజేందర్, రవీందర్ చారి,పోలీస్ సిబ్బంది మరియు సీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.



# వార్డు సభ్యుల శిక్షణా శిబిరం విజయవంతం

**జైపూర్, ఫిబ్రవరి 27: ప్రజా జ్యోతి :** జైపూర్ మండల పరిధిలోని 10 గ్రామపంచాయతీల వార్డు సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసిందని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 94 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.నాలుగు మంది ట్రెయినింగ్ ఆఫ్ ట్రైనర్స్ ( టి ఓ టి )ల ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల హక్కులు బాధ్యతలు, నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ ఆదాయ వ్యయాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు విధానాలపై సమగ్ర శిక్షణ అందించారు.చివరి రోజు పాల్గొన్న సభ్యులకు పరీక్ష నిర్వహించి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ శిక్షణ తమకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించేందుకు స్పష్టమైన అవగాహన కలిగిందని పేర్కొన్నారు. శిక్షణా కాలంలో అందించిన సౌకర్యాలపై నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జి. సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు హాజరై, శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామపంచాయతీలలో అమలు చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని సూచించారు. అనంతరం వారు వార్డు సభ్యులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో టి వో టి లు పి. సురేష్, ఎన్. దేవేందర్, ఎం. సురేష్, ఈ. రమేష్, పంచాయతీ కార్యదర్శులు మరియు వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సి.ఎం.పి.ఎఫ్ కమీషనర్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి నాయకులు.

**మంచిర్యాల, 27,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** గోదావరిఖని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సి.ఎం.పి.ఎఫ్) కమీషనర్ హరిపచౌరి నేడు (ఈ నెల 28 న) పదవి విరమణ చేస్తున్న సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని సి.ఎం.పి.ఎఫ్ ఆఫీస్ ఆవరణలో జరిగిన రిటైర్మెంట్ ఫంక్షన్ కార్యక్రమంలో కమిషనర్ దంపతులకు నాయకులు పూల బోకే అందించి శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు కమీషనర్ హరిపచౌరి సింగరేణి కార్మికులకు చేసిన సేవలను కొనియాడుతూ వారి శేష జీవితం ఆనందంగా ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, అర్జీ టూ బ్రాంచి కార్యదర్శి జీగురు రవిందర్, నాయకులు అన్నారావు, గంగాధర్, ఎం.ఎ.గౌస్, ఎజ్జ రాజయ్య, ఆఫీస్ కార్యదర్శి తోడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహణకు అన్ని చర్యలు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 27, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, రామగుండం పోలీస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో, మంచిర్యాల పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా సందర్శించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ ఆయనతో కలిసి పాల్గొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘాను సీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద తగిన సిబ్బంది బందోబస్త్ ఏర్పాటు చేయడంతో పాటు, నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో కొనసాగుతారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించిన సీపీ, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంలో పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే, పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 27,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జాదవ్ ప్రకాష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్యలతో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈలు, డీఈఈలు, ఏఈఈలతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఎంఎఫ్‌టీ నిధుల కింద చేపట్టిన మూత్రశాలల నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద చేపట్టిన ఐదు అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసి బిల్లులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనుల నాణ్యత, పారదర్శకతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆలస్యం లేకుండా లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 27,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశించారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జాదవ్ ప్రకాష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్యలతో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈఈలు, డీఈఈలు, ఏఈఈలతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఎంఎఫ్‌టీ నిధుల కింద చేపట్టిన మూత్రశాలల నిర్మాణాలు, ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద చేపట్టిన ఐదు అంగన్వాడీ కేంద్ర భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసి బిల్లులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పనుల నాణ్యత, పారదర్శకతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆలస్యం లేకుండా లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ముత్యంపేటలో పశువైద్య సేవల కేంద్రం ప్రారంభం

**దండేపల్లి, ఫిబ్రవరి 27ప్రజాజ్యోతి) :** గ్రామాల్లోని మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముత్యంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక పశువైద్య సేవల కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ధన్‌రాజ్, గ్రామ సర్పంచ్ తిరుపతి, ఉప సర్పంచ్ ఫయాజ్ లు కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి శుక్రవారం పశువుల సంత జరుగుతుందని, ఆ సమయంలో మూగజీవాలకు తక్షణ చికిత్స అందించే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు, పశుపోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ



**పెంచికలపేట ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి ):** పెంచికల్పేట్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు కాఘజనగర్ మైనారిటీ భవనములో ఈ నెల 22-02-26 నుండి 27-02-26 వరకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ పరిపాలన, గ్రామాభివృద్ధి పనుల అమలు, నిధుల వినియోగం, ప్రభుత్వ పథకాల నిర్వహణ, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులచే సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో పారదర్శక పరిపాలనతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందించాలని సూచించారు.

# ఉపాధ్యాయ వృత్తి చాలా గోప్పది

**బెజ్జూర్ ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** మండలంలోని ఇందిర్ గాం గ్రామంలో ఎంపిపియస్ పాఠశాలలో పదవీవిరమణ పోందినా ఉపాధ్యాయులు గూండే కూచయ్య.కు ఘనసన్మానం చేశారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్ఇఓ మేడమ్ మాట్లాడుతూ వారియెక్క సేవలను గుర్తుచేశారు..విద్యార్థులజీవితాలకు సూచనలు చేస్తు మంచి విద్యాను అందించారని పలువురు తోటి ఉపాధ్యాయులు అన్నారు.యేగా టీం మాస్టర్లు జనగాం లక్ష్మణ్.కళావతి.బోగ పల్లవి.మాట్లడుతు సార్ ఉదయం యెగా కు వచ్చేవారని . క్రమశిక్షణ.ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు చేప్పే వారు .గోప్ప మహనీయుడు అని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు

# సూర్యానగర్ కాలనీ అభివృద్ధిపై సమావేశం



**మంచిర్యాల, 27, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని సూర్యానగర్ 1 నుంచి 24 కాలనీల వాసులు శుక్రవారం అక్కడి రైసింగ్ సన్ స్కూల్‌లో సూర్యానగర్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, రహదారులు తదితర వివిధ సమస్యలపై కాలనీవాసుల అభిప్రాయాలను కమిటీ సభ్యులు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కమిటీ సభ్యులు, కాలనీవాసులు వ్యక్తపరిచిన సూచనలు, అభిప్రాయాలను సమగ్రంగా పరిశీలించి, కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే కమిటీ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఐక్యతతో ముందుకు సాగితే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను, సూచనలను వెల్లడించారు.

# వాంకిడి మండలంలో విద్యార్థులకు కెరీర్ మార్గదర్శనం

**ఫైనల్ పరీక్షల సిద్ధతపై అవగాహన కార్యక్రమం నిర్వహణ**

**ఉప సర్పంచ్ ముండే దీపక్ మార్గదర్శనం**

**విద్యా, ఉద్యోగ అవకాశాలపై సమగ్ర వివరణ**

**టైమ్ మేనేజ్‌మెంట్, ఒత్తిడి నియంత్రణపై ప్రత్యేక సూచనలు**

**విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించిన**



**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలంలోని జడ్పీహెచ్ యస్ స్కూల్ వాంకిడి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం కెరీర్ గైడెన్స్ మరియు కౌన్సెలింగ్ సెమినార్‌తో పాటు ఫైనల్ పరీక్షల సిద్ధతపై అవగాహన కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి వాంకిడి ఉప సర్పంచ్ వీబఅఎవ ణవవజ్ఞుఎ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు భవిష్యత్‌లో అందుబాటులో ఉన్న వివిధ విద్యా అవకాశాలు, కోర్సులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల్లోని ఉద్యోగ అవకాశాలపై సమగ్రంగా వివరించారు. తమ ఆసక్తులు, ప్రతిభ, లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని సరైన కెరీర్‌ను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అలాగే ఫైనల్ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధానం, టైమ్ మేనేజ్‌మెంట్ పాటించే పద్ధతులు, ఒత్తిడిని నియంత్రించుకునే మార్గాలు, సమర్థవంతమైన రివిజన్ పద్ధతులపై ప్రత్యేక సూచనలు అందించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్ లక్ష్యాల సాధనకు దోహదపడుతుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# 19 బిలియన్ క్యూబిక్ మీటర్ల కోల్ బెడ్ మిథేన్ అన్వేషణకు సింగరేణికి అవకాశం



**మంచిర్యాల, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** బొగ్గు అన్వేషణలో 13 దశాబ్దాల సుదీర్ఘ అనుభవం కలిగిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కోల్ బెడ్ మిథేన్ గ్యాస్ అన్వేషణలో కీలక అవకాశం లభించనుంది. సింగరేణి ప్రాంతంలో గుర్తించిన మూడు ప్రధాన బ్లాక్‌ల అన్వేషణకు త్వరలో నిర్వహించనున్న వేలంలో సింగరేణి పాల్గొనాలని కేంద్ర పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు సూచించారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతిని మంత్రిత్వ శాఖ ప్రతినిధులు కలిసి ఈ విషయాన్ని వివరించారు. దేశ వ్యాప్తంగా కోల్ బెడ్ మిథేన్ ఉత్పత్తికి అనువైన పలు రాష్ట్రాల్లో బ్లాక్‌లను గుర్తించినట్టు, అందులో ప్రాణహితగోదావరి లోయ ప్రాంతం కూడా ఉన్నట్టు తెలిపారు. ముందుగా అన్వేషణ చేపట్టేందుకు త్వరలో కేంద్ర పెట్రోలియం శాఖ వేలం నిర్వహించనున్నట్టు వెల్లడించారు. దసింగరేణి పరిధిలో ఆరు జిల్లాల వ్యాప్తంగా మూడు ప్రధాన బ్లాక్‌లను గుర్తించినట్టు అధికారులు తెలిపారు. మంచిర్యాల, పెద్దపల్లి, కొమరమ్ భీమ్ జిల్లాలను కలిపి ఒక బ్లాక్‌గా సుమారు 5 బిలియన్ క్యూబిక్ మీటర్ల వనరులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక బ్లాక్‌గా 2 బిలియన్ క్యూబిక్ మీటర్లు, అలాగే భద్రాద్రి కొత్తగూడెంములుగు జిల్లాలను కలిపి మరో బ్లాక్‌గా 12 బిలియన్ క్యూబిక్ మీటర్ల వనరులు ఉన్నట్టు ప్రాథమిక అంచనా ఉందని తెలిపారు. ఈ మూడు బ్లాక్‌లలో మొత్తం దాదాపు 19 బిలియన్ క్యూబిక్ మీటర్ల మిథేన్ గ్యాస్ వనరులు లభించే అవకాశం ఉందన్నారు. ఈ బ్లాక్‌ల అన్వేషణకు త్వరలో జరిగే వేలంలో సింగరేణి పాల్గొనాలని వారు కోరారు. 'వికసిత్ భారత్2047' లక్ష్యాలలో భాగంగా చమురు, ఇంధన రంగాల్లో స్వయంసమృద్ధి సాధించేందుకు ఇది ఒక కీలక నిర్ణయమని కేంద్ర ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై కూలంకషంగా చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి తెలిపారు. ఈ సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ సచివ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామస్థులకు ఎస్బీఐ ఆధ్వర్యములో ఆర్థిక అవగాహన కార్యక్రమం

**పెంచికలపేట ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి ):** మండలములోని బొంబాయిగూడ గ్రామములో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో "సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డిపాజిటర్ల ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ సహకారంతో జరిగిన ఈ అవగాహన శిబిరంలో గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలు, సేవింగ్స్ ప్రాముఖ్యత, డిజిటల్ లావాదేవీలు, మోసాల నివారణపై వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంక్ ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాల లాభాలు, రుణాల వినియోగం, బీమా మరియు పింఛన్ పథకాలపై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమములో గ్రామస్తులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ తండ్రి మృతికి మంత్రి వివేక్ సంతాపం



**జైపూర్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** మాజీ సర్పంచ్ తండ్రి మృతికి మంత్రి వివేక్ సంతాపం తెలిపారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తండ్రి గోనె పోషం ఇటీవల కన్నుమూశారు. ఆయన మృతి పట్ల వారి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతిచెందిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి శుక్రవారం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుటుంబానికి ఇది తీరని లోటని, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గుడి నిర్మాణం కోసం విరాళం అందచేసిన జడ్పీటీసీ

**జన్నారం,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం లోని మందపల్లి గ్రామంలో అగ్గి మల్లన్న స్వామి గుడి నిర్మాణం చేపట్టారు. గుడి నిర్మాణం కోసం విరాళాలు చేపట్టే కార్యక్రమంలో భాగంగా జన్నారం వాస్తవ్యులు, రాఘవేంద్ర గ్రూప్ అధినేత, మాజీ జడ్పీటిసి ఎర్ర చంద్రశేఖర్ ను కలిసి గుడి నిర్మాణం కోసం విరాళం గురించి చెప్పగానే ఇరవై వేల పదహారు రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మందపల్లి గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# శ్రీరాంపూర్ ఏరియాలో ఏఐటీయూసీ తో జీఎం కమిటీ స్ట్రక్చర్ మీటింగ్

**మంచిర్యాల, 27, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా:** శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి యాజమాన్యం తో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎం కమిటీ స్ట్రక్చర్ మీటింగ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్, ఎస్ఓటూ జీఎం సత్యనారాయణ, ఏరియా పర్సనల్ అధికారి అనిల్ కుమార్ హాజరయ్యారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ జీఎం స్ట్రక్చర్ కమిటీ నాయకులతో కలిసి సమావేశం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, గొర్రె నర్సయ్య, సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు సంబంధించిన పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. యూనియన్ తరఫున కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ వివిధ అంశాలతో కూడిన వినతి పత్రాన్ని యాజమాన్యానికి సమర్పించారు. కార్మిక సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఫిల్టర్ ప్లాంట్‌లో కార్మిక సమస్యలు పరిష్కరించాలి: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరపున కోరారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఫిల్టర్ ప్లాంట్‌లో పని చేస్తున్న కార్మికులు అనేక సాంకేతిక, భద్రతా, సంక్షేమ సమస్యలను ఎదుర్కొంటున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆరోపించింది. ఈ మేరకు యాజమాన్యానికి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా వినతిపత్రం సమర్పించారు. ఫిల్టర్ ప్లాంట్‌లో లో హైట్ సీమ్ ప్రాంతాల్లో పని చేస్తున్న కార్మికులకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే ఎస్ఆర్‌పీ ఓసీ పరిధిలోని సిహెచ్‌పీలు, పంప్ హౌసులు, ఆర్‌కే5



సిహెచ్‌పీల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని యూనియన్ డిమాండ్ చేసింది. పాతబడిన యంత్రాలు, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అదేవిధంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లైటింగ్ సౌకర్యాల కొరత, నీటి పంపిణీ సమస్యలు కార్మికుల పనితీరును ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంది. టిండల్ సర్వేయర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని, ఖాళీగా ఉన్న కీలక పోస్టుల్లో నియామకాలు చేపట్టాలని కోరింది. ఎస్ఆర్‌పీ ఓసీలో గనుల విస్తరణ పనుల సందర్భంగా కార్మికులపై పని భారం పెరుగుతోందని, అదనపు సిబ్బందిని నియమించి భద్రతా చర్యలు బలోపేతం చేయాలని సూచించింది. సీసీసీ ప్లాంట్లో అవసరమైన మరమ్మతులు, సాంకేతిక మార్పులు చేయాలని యూనియన్ డిమాండ్ చేసింది. అలాగే ఆర్‌కే7 గనిలో హై వోల్టేజ్ కేబుల్స్, రోడ్డు మార్గాల భద్రత, నీటి నిల్వల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఓసీపీ పరిధిలోని సిహెచ్‌పీల వద్ద వర్క్ షాపులు, స్టోర్ల ఏర్పాటు చేయాలని కోరింది. కార్మికుల సమస్యలను యాజమాన్యం తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమ కార్యాచరణకు సిద్ధమవుతామని యూనియన్ నాయకులు తెలిపారు.

# సోనాల ప్రధాన రహదారి పై ఇబ్బంది పెడుతున్న మేకలు

**బోథ్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** సోనాల గ్రామంలోని ప్రధాన రహదారి పై విచ్చలవిడిగా తిరుగుతున్న వదిలేసిన మేకల యజమానులపై సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు. మేకలు రోడ్డు పై విచ్చలవిడిగా తిరగడం వలన వాహనాలు వాటిని తప్పించడానికి ప్రయత్నించే సమయంలో అటు వైపుగా వస్తున్న వాహనాలు గాని మనుషులకు ప్రమాదాలు



జరుగుతున్నాయి అని వాపోయారు. ఇప్పటి వరకు చిన్న చిన్న ప్రమాదాలే జరిగాయి. కానీ వాటి వల్ల అనుకోని సంఘటన అంటే పెద్ద పెద్ద ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

# గుర్తింపు సంఘం నేతలతో జిఎం సమీక్ష సమావేశం..

**మందమర్రి, ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి ) :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన శుక్రవారం గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి యూనియన్ నాయకులతో 15వ స్ట్రక్చర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జి.ఎం ఎన్.రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు. గడిచిన సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు. గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో యూనియన్ నాయకులు సహకరించిన మాదిరిగా మునుముందు అదేవిధంగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్, డీజీఎం పర్సనల్ అశోక్, కె.కె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏరియా ఇంజనీర్ ఇ & ఇ బాలాజీ భగవతి జ, డీ.జీఎం ఐ.ఈ.డి కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం.సురేష్, డి.జీ.ఏం వర్క్ షాప్ ఈ అండ్ ఏం దూప్ సింగ్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్, మందమర్రి ఏరియా క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, డి.వై.పి.ఎం సందీప్, వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శనం, సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి. రమణ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.





# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గ్రామ సర్పంచ్

**పెంచికల్పేట్ మండలం,ఫిబ్రవరి :27(ప్రజాజ్యోతి):** పెంచికల్పేట్ మండలంలోని బొంబాయిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిచిన ఉమా మహేష్ అదే గ్రామ పంచాయతీకి చెందిన ఎర్రగుంట గ్రామానికి పురాతన కాలం నుండి కొనియాడుతున్న కోయ తెగకు చెందిన లక్ష్మి దేవర ఆలయానికి మరమ్మత్తులు చేయిస్తానని ఎలక్షన్ ప్రచారంలో మాట ఇచ్చారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి వారి కుల దేవుడు అయిన లక్ష్మి దేవరకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్ల వేళల సహాయానికి అందుబాటులో ఉంటానని, ఇలాంటి దైవ కార్యాలు చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని చెప్పారు. ఈ విషయం పై ఎర్రగుంట గ్రామ ప్రజలుఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ పై ఆనందం వ్యక్తం చేశారు.

# రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం

**కాగజ్ నగర్ రూరల్: ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ మండలంలోని విలేజ్ నం.12లో శుక్రవారం (27-02-2026) రైతుల కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను అక్కడికక్కడే పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడీఏ మనోహర్ హాజరై ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, పంట నష్ట పరిహారం వంటి ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే యూరియా బుకింగ్ యాప్ వినియోగం, పంట నమోదు విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీ పథకాలు, ప్రభుత్వ సహాయ కార్యక్రమాల గురించి వివరించారు. ఏవైనా సందేహాలు ఉన్న రైతులు తమ సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాష్ సర్కార్, ఏఈఓ శ్రీనివాస్, దుర్గయ్య, వెంకటేష్ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.



# జవీద్ ఖాన్‌ను పరామర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి...

**మందమర్రి,ఫిబ్రవరి 27 ( ప్రజాజ్యోతి ):** మందమర్రి క్యాతనపల్లిలో జరిగిన రాళ్ల దాడిలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడు జవీద్ ఖాన్‌ను రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. శుక్రవారం చెన్నూరు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, సాయంత్రం బి.1 కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం బాధితుడిని కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గ్రామీణ విద్యార్థుల కోసం ఏ.టీ.సి సెంటర్ల ద్వారా వ్యవసాయ, హార్టికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టి, చదివే విద్యార్థులకు రూ. 2 వేల స్కాలర్‌షిప్ అందిస్తామన్నారు. ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఏప్రిల్ నెలలో మరో 2 వేల ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించారు. అమృత్ పథకం కింద



రూ. 100 కోట్లతో తాగునీటి పనులు వేగంగా జరుగుతున్నాయని, వచ్చే ఆరు నెలల్లో ప్రతి ఇంటికీ నీరు అందిస్తామని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన డ్రైనేజీ ఆక్రమణల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్రమత్తంగా ఉండి సమస్యలను పరిష్కరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

# యువత చంద్రశేఖర్ ఆజాద్ నీ ఆదర్శం తీసుకోవాలి

**వాంకిడి ఫిబ్రవరి27( ప్రజా జ్యోతి ):** చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి జిల్లా కేంద్రంలోని బీసీ పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహంలో వర్ధంతి సభ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్ అధ్యక్షతన నిర్వహించారు గుడిసెల కార్తీక్ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ ని ప్రతి ఒక్క యువత ఆదర్శం తీసుకోవాలని అన్నారు దేశ స్వతంత్రం కోసం విప్లవ పోరాటం చేసి అతి చిన్న వయస్సు15 లో దేశం కోసం ప్రాణాలర్పించిన స్వతంత్ర సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు పార్లమెంట్ దాడి లో భగత్ సింగ్ రాజ్ గురు సుక్ దేవు లన్ని విడిపించడానికి చంద్రశేఖర్ ఆజాద్ ప్రయత్నాలు చేసినారు ఆ సమయంలో బ్రిటిష్ వాళ్లు కాల్పులు జరపగా వారి చేతిలో మరణించడం ఇష్టం లేక తనే తుపాకి తోటి కాల్చి మరణించడం జరిగిందని అన్నారు ప్రతి ఒక్క యువత చంద్రశేఖర్ ఆజాద్ ఆశయాలను స్ఫూర్తిని కాపాడాల్సిన అవసరం ఉందని యువత దేశం కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు కెవిపిఎస్ సిఐటియు జిల్లా కార్యదర్శి లు రాజేందర్ దినకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క



యువకుడు చంద్రశేఖర్ ఆశయాలను కాపాడాలని దేశ సేవలో ముందుండాలని అన్నారు జిల్లాలో క్రీడా మైదానం లేక యువకులు పై స్థాయికి వెళ్లలేక పోతున్నారని అన్నారు క్రీడా మైదానం అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు విద్యార్థులు మదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీకానంద్ గుడిసెల కార్తీక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ విద్యార్థుల్లో చక్రి జస్వంత్ రాకేష్ మహేష్ శ్రీకాంత్ వినోద్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అపార కృపాశీలుడైన అల్లా కరుణతో అతి చిన్న వయసు లో తొలి రోజు రోజా ను పూర్తి చేసిన హలీమా సాదియా

**ఫిబ్రవరి 27, సిర్పూర్ (టి) నియోజకవర్గం.ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం ఇర్ఫాన్ నగర్ కాలనీకి చెందిన మొహమ్మద్ ముజమ్మిల్ కుమార్తె హలీమా సాధ్య అతి చిన్న వయసులో తొలి రోజు ఉత్సాహంతో, ఆనందంతో సంకల్పంతో భక్తితో అపార కృప శీలుడైన అల్లాహ్ కరుణతో రోజా ఉపవాస దీక్షను పాటించి భక్తిశ్రద్ధ లతో అల్లా ధ్యాసతో లీనమై ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం హితబోధలను అనుసరిస్తూ దివ్య ఖురాను గ్రంథం పఠనం చేస్తూ అల్లా నామస్మరాలను జపిస్తూ నమాజు ప్రార్ధనలతో రోజాను ఉపవాసం పూర్తి చేశారు.కాలనీవాసులు మండల ప్రజలు ఆ చిన్నారిని అభినందిస్తూ శుభకాంక్షలు తెలిపారు. తొలి రోజు ఉపవాస దీక్షను పూర్తి చేసి విజయం సాధించిన హలీమా సాదియా తండ్రి మహమ్మద్ ముజమ్మిల్ మాట్లాడుతూ... తన చిన్నారి కుమార్తె హలీమా సాధ్య అతి చిన్న



వయసులోనే దృఢ సంకల్పంతో భక్తి శ్రద్ధలతో ఎంతో ఉత్సాహంతో ఉపవాస దీక్షను చేపట్టి భక్తిశ్రద్ధలతో అంకిత భావంతో రోజాను విజయ సంకల్పంతో పూర్తి చేసిందని అన్నారు. పిల్లలకు ధార్మిక విలువలు సద్భోదన ఇవ్వడం తల్లిదండ్రుల ముఖ్య బాధ్యత అని అన్నారు. హలీమా సాదియా అల్లాహ్ ప్రత్యేక కరుణ అనుగ్రహం రోజును పాటించి పూర్తి చేసిందని అన్నారు. ఈరోజు ఆనందకర సందర్భం అని అన్నారు. హలీమా సాదియా ఉపవాస దీక్షను చేపట్టడం తన ఇంట్లో ఉత్సాహంతో సంతోషం నిండిన వాతావరణం నెలకొందని అన్నారు. తన బిడ్డ చిన్నారి హలీమా సాదియా ఉపవాస దీక్ష చేపట్టి పూర్తి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపిన మండల వాసులకు కాలనీ ప్రజలకు, మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు పులాజీ బాబా 11వ వార్షిక మహోత్సవం

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** కొమరం భీం ఆసిఫాబాద్ పరిధిలోని పట్నాపూర్ మండలంలో ఉన్న సిద్ధ మహా యోగ పీఠం దర్శన సేవా సమితి ఆధ్వర్యంలో సిద్దేశ్వర ట్రస్ట్ నిర్వహిస్తున్న 11వ వార్షిక మహోత్సవం మార్చి 1 నుండి 2, 2026 వరకు భక్తి భావంతో నిర్వహించనున్నారు. పులాజీ బాబా ఆశీస్సులతో నిర్వహించబడుతున్న ఈ మహోత్సవం ధాన్య కేంద్రం శాఖ గ్రామం సాలెగూడ, ఆసిఫాబాద్ మండలంలో జరుగనుంది. మార్చి 1 (ఆదివారం) నుండి మార్చి 2 (సోమవారం) వరకు రెండు రోజుల పాటు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సత్సంగాలు, భజనలు, మహా ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఆధ్యాత్మిక సత్సంగం ద్వారా భక్తులకు జీవితంలోని సుఖదుఃఖాలు, న్యాయంఅన్యాయాలు వంటి అంశాలపై ఆత్మజ్ఞానం కలిగించే బోధనలు అందించబడతాయని తెలిపారు. పరమహంస సద్గురు పులాజీ బాబా బోధించిన ధార్మిక మార్గాన్ని అనుసరించి జీవితం సార్థకమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులు, ఆత్మబంధువులు, దివ్యత్వ స్వరూపులు పెద్ద సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సిద్ధేశ్వర ట్రస్ట్ సభ్యులు కోరారు.

# ఎమ్మెల్సీ దండే విఠల్‌ను కలిసిన వార్డు కౌన్సిలర్ అబ్దుల్లా

**15వ వార్డు సమస్యలు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లిన అబ్దుల్లా**

**శాలువాతో సన్మానించిన కౌన్సిలర్ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ**

**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్లా ఈరోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ భేటీలో తమ వార్డు పరిధిలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లినట్లు కౌన్సిలర్ అబ్దుల్లా తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధి, సాగుతున్న పనుల పురోగతి, ప్రజలకు అవసరమైన తాగునీరు, డ్రైనేజీ, రహదారుల వంటి సదుపాయాల గురించి వివరించినట్లు చెప్పారు. విషయాలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్సీ దండే విఠల్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అబ్దుల్లా వెల్లడించారు.



# గోషాల గోస వినండి

**బోథ్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా లోనే ప్రసిద్ధి గాంచిన కైలాస్ టెక్డి శివాలయం ఆలయ అభివృద్ధిని వన్యప్రాణుల పేరుతో ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారు అని నిగినీ కంటేగం గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతిస్తూ కైలాస్ టెక్డి గోశాల నిర్వాహకులను రాత్రి పూట మీరు ఇక్కడ ఉండకూడదు, గోశాల ఇక్కడి నుండి తీసివేయాలని నలుగురు నిర్వాహకులను అటవీశాఖ కార్యాలయానికి తీసుకొచ్చినట్లుగా పేర్కొన్నారు. ఉదయం నిగిని, కంటేగావ్, బాబేర తండా గ్రామస్తులు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ కి సమాచారమివ్వడంతో తుల శ్రీనివాస్ అటవీకార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఫోన్ ద్వారా జరిగిన విషయం తెలపడంతో ఎమ్మెల్యే కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరినట్లుగా తెలిపారు. మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఎఫ్ ఆర్ ఓ తో ఇక్కడ ఇరవై ఐదు సంవత్సరాల నుండి శివాయం, గోశాల ఉన్నట్లుగా వారి దృష్టికి తీసుకెళ్లినట్లుగా



తెలిపారు. ఫారెస్ట్ అధికారులు గోశాల తీసివేయలనడం భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని అధికారులే స్వయంగా స్థలం చూయిస్తే సర్పంచ్ లు గ్రామస్థుల సమక్షంలో మాట్లాడి గోశాలకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేద్దామని ఎఫ్ ఆర్ ఓ తో మాట్లాడి వారిని విడిపించినట్లుగా పేర్కొన్నారు . వీరి వెంట నిగిని సర్పంచ్ రవి, కంటేగావ్ సర్పంచ్ సంజీవ్, బాబేర తండా సర్పంచ్ రూప్చంద్, బాబేర సర్పంచ్ రవీందర్,మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, అల్లకొండ ప్రశాంత్ గ్రామస్థులు ఉన్నారు.

# పోలీసుల శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ లకు కంటి పరీక్షలు

**స్వయంగా పరీక్షలు చేయించుకున్న సిఐ అజయ్ కుమార్**

**ఖానాపూర్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఆటో డ్రైవర్ లకు శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలోకంటి పరీక్షలు నిర్వహించారు. అరైవ్ అలీవ్ ట్రాఫిక్ అవేరేనెస్ లో డ్రైవర్ లకు అవగాహనా కలిపించారు. మాధవి కంటి ఆసుపత్రి లో ప్రత్యేక కంటి పరీక్షలు చేయించారు. నిర్లక్ష్యం, అతి వేగంగా వాహనం నడపటం ప్రమాదకరం అని అన్నారు. మాధవి కంటి ఆసుపత్రిలో వైద్య కంటి సహాయ అధికారి కారంగుల నికిత మొదట సీఐ అజయ్ కుమార్ కు పరీక్షలు గావించి అనంతరం పోలీస్ శాఖ ద్వారా జరిగిన సందర్భంగా అందరూ ఆటో డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించారు కార్యక్రమంలో సీఐ అజయ్, ఎస్ఐ రాహుల్, సిబ్బంది పాల్గొన్నారు.



# కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలి

**ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బానావత్**

**జన్నారం,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి):** కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బానావత్ విద్యార్థులకు సూచించారు. గురువారం రోజున మండల కేంద్రంలోని పి.ఎం.శ్రీ బాలికల ఉన్నత పాఠశాల జన్నారం యందు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పై ప్రేరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు దగ్గర వస్తున్న కొద్ది పిల్లల్లో ఒత్తిడి, భయం పెరిగి ఆందోళన చెందుతారు, సమయ ప్రణాళిక చేసుకోకపోవడం,చదివినది సంపూర్ణంగా అర్థం కాకపోవడం, పరీక్ష ఫెయిలవు తానేమోనని భయం,మంచి మార్కులు వస్తాయో లేదో అనే భయం, తల్లిదండ్రుల నుండి ఉపాధ్యాయుల నుండి ఒత్తిడి, ఇలాంటి కారణాల చేత విద్యార్థులు ఆందోళన చెందుతారని,ఈ పరీక్షల భయాన్ని దూరం చేసుకోవాలంటే "ఎగ్జామ్ ఫియర్.. నో డియర్" అనుకోవాలి, అప్పుడే పరీక్షలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా విజయవంతంగా రాస్తారు అని అన్నారు. విద్యార్థులు పరీక్షలు ఆనందంగా రాయాలంటే ప్రధానంగా 4పి చిట్కాల (పీస్, ప్లాన్, ప్రిపరేషన్, ప్రజెంటేషన్) ను పాటించగలిగితే పిల్లలు పరీక్షలు ఒత్తిడి లేకుండా అద్భుతంగా రాస్తారు అని వారు తెలిపారు. చదువుపై నమ్మకం పెట్టుకోవాలి, లోతైన శ్వాసతో మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలి, ఇతరులతో పోలికలు చేసుకోకుండా, సమయ ప్రణాళిక, విషయ ప్రణాళిక, మరియు సంసిద్ధతను ఏర్పరచుకొని పరీక్ష గదిలో





మంచి ప్రదర్శన ఇవ్వాలని వారు కోరారు. పరీక్షకు వెళ్లే రోజు ఉదయాన్నే సంతోషంగా నిద్రలేవాలని,పరీక్షకు కావలసినవి ముందు రోజు సాయంత్రానికి సర్దుకోవాలని, తేలికపాటి అల్పాహారం తీసుకోవాలి,40 నిమిషాల ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకునే విధంగా ప్రణాళిక చేసుకోవాలి, గదిలో కూర్చున్నాక ఐదు నిమిషాల పాటు దీర్ఘంగా శ్వాస తీసుకుని వదలాలి, ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి అందులోనుండి బాగా వచ్చినటువంటి జవాబుతో ప్రారంభించాలి,అన్ని ప్రశ్నలకు చక్కని దస్తూరితో సమాధానాలు రాయాలని అన్నారు. చివరి ఐదు నిమిషాలు పేపర్ ని మొదటి నుండి చివరి వరకు పరిశీలించాలి, ఎగ్జామ్ హాల్ నుండి బయటకు వచ్చాక రాసినటువంటి జవాబు పత్రం గురించి చర్చించ వద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోళ్ళ రామన్న, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించిన - ఎస్సై ఇమ్రాన్ ఖాన్

**పాల్గొన్న మండల సర్పంచులు**

**నేరడిగొండ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండలంలో ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా పోస్టర్లను మండలంలోని సర్పంచులతో కలిసి మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ముఖ్యంగా ఆదివాసి యువతి యువకుల అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మార్చి 10వ తారీఖున జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో భారీ స్థాయిలో మెగా జాబు వేల నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలను పొందవలసిందిగా నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్ సూచించారు.కంపెనీల ద్వారా రెండు వేలకు పైగా ఉద్యోగాలను కల్పించనున్నట్లు తెలిపారు. వారి వారి చదువులను బట్టి ఉద్యోగాన్ని బట్టి స్థాయిని బట్టి ఇంటర్వ్యూలో వచ్చిన మార్కుల ఆధారంగా జీతభత్యాలు 13 వేల నుండి 40,000 వరకు ఉండనున్నట్లు తెలిపారు. ఇందులో నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి, వడూర్ సర్పంచ్ ఆడేపు శ్రీకాంత్, కుమారి సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, తేజాపూర్ సర్పంచ్ సింగారి వసుంధర నవీన్, సర్పంచ్,మహేందర్ రెడ్డి, సర్పంచ్, భోజన్న, సర్పంచ్ జీవన్, గులాబ్ సర్పంచ్, ఉషన్న, సర్పంచ్ గులాబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఇషాన్ స్కూల్లో ముందస్తు సైన్స్ ఫెయిర్

**విద్యార్థులను ప్రశంసించిన ఎమ్మార్వో,ఎంపీడీవో లు**

**ఖానాపూర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలోని ఇషాన్ పబ్లిక్ స్కూల్లో ముందస్తు సైన్స్ ఫెయిర్ దినోత్సవం నిర్వహించారు శుక్రవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఖానాపూర్ తాసిల్దార్ సుజాత రెడ్డి ఎంపీడీవో రమాకాంత్ రెడ్డిలు ప్రారంభించారు ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు 60 రకాలుగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలను తమ ప్రతిభలతో నిర్వహించి ఎంపిడిఓ ఎమ్మార్వోలు తిలకించిన సందర్భంగా వాటిని వివరించిన విద్యార్థిని విద్యార్థు లు ప్రశంసలు అందుకున్నారు ఇందులో సోలార్ ఎనర్జీ ప్రాజెక్టు రోబో రిమోట్ కంట్రోల్ లుక్స్ చక్కగా ప్రయోగాత్మకంగా తయారు చేశారు దీంతోపాటు మానవ శరీర భాగాలను ఏర్పాటుచేసి వాటి జీర్ణశక్తి తదితర అంశాలను తెలిపారు మనవులు ఆరోగ్యంగా ఉండాలంటే సేవించాల్సిన పదార్థాలలో జింక్ ఫుడ్ తయారుచేసి ప్రదర్శించారు ఈ సందర్భంగా ఎంపీడీవో రమాకాంత్ పలువురు చిన్నారి విద్యార్థులలో గల ప్రతిభ పాఠవాలను ఇప్పటినుంటే వెలికితీయడం హర్షనీయమని పాఠశాల కరస్పాండెంట్ వెంకటేష్ తదితర ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం ఎంపీడీవో ఎమ్మార్వోలను శాలువాతో సత్కరించి మెమోటీలో అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా బాధ్యులు బండపాటి మనోహర్ స్వామి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా ఎస్పీ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ ప్రాసిక్యూటర్ రివ్యూ కమిటీ సమావేశం

**హాజరైన ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు**

**నేరస్తులకు శిక్షలు ఖరారు అయ్యేలా నాణ్యమైన దర్యాప్తు చేయాలి**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వెల్లడి**



**ఖానాపూర్ ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి )** శుక్రవారంనిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అధ్యక్షతన పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కలిసి డిస్ట్రిక్ట్ ప్రాసిక్యూటర్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో కోర్టులలో వచ్చిన అక్విటల్ (విముక్తి) తీర్పులపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. కేసులు అక్విటల్ కావడానికి గల కారణాలు, దర్యాప్తు లోపాలు, సాక్ష్యాధారాల సమర్పణలో ఉన్న సమస్యలు, సాక్షుల హాజరు, ప్రాసిక్యూషన్ నిర్వహణ తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు.అలాగే, సంబంధిత కేసుల్లో అప్పీల్‌కు వెళ్లే అవకాశాలపై న్యాయపరమైన అంశాలను పరిశీలించి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. భవిష్యత్తులో ఇలాంటి కేసుల్లో బలమైన సాక్ష్యాధారాలు సమర్పించేందుకు దర్యాప్తు అధికారులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నేరస్తులకు శిక్షలు ఖరారు అయ్యేలా దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచడం, కోర్టు విచారణలో సాంకేతిక ఆధారాలను సమర్థంగా వినియోగించడం పై అధికారులు దృష్టి సారించాలని సమావేశంలో స్పష్టం చేశారు.జిల్లాలో న్యాయవ్యవస్థతో సమన్వయం పెంపొందించి, బాధితులకు న్యాయం అందేలా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్లు చేసిన సేవలను గుర్తించి, వారిని సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సుదర్శన్ రెడ్డి, సతీష్, అరుణ, దేవేందర్,డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సమ్మయ్య, ఎస్ఐ ఉన్నారు.

# సన్మానం



**బోథ్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** మండలంలోని గుర్రాల తాండ గ్రామానికి చెందిన ఉదయ్ ఇటీవల బిఎస్ఎఫ్ జవానుగా ఉద్యోగం సాధించారు. దీంతో జవాను ను గుర్రాల తాండ గ్రామ సర్పంచ్ దినేష్ పూలే వెల్ఫేర్ అధ్యక్షులు గాజుల పోతన్న సన్మానించారు. ఈ సందర్భంగా పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాట్లాడుతూ దేశ సేవలో మన వంతు కర్తవ్యం నిర్వర్తించడానికి ఇలాంటి ఉద్యోగాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సొనాలలో మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయండి



**బోథ్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** సొనాల మండల కేంద్రంలో ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించడం కోసం పట్టణాలకు వెళ్లి స్టడీ హాల్స్ లకు ఎంతో డబ్బులు వెచ్చించి ప్రిపేర్ అవుతున్నారు. కావున అన్ని సౌకర్యాలతో సొనాల లోనే మంచి లైబ్రరీని ఏర్పాటు చేస్తే ఇక్కడే ఉద్యోగాలకు సన్నద్ధమవుతారని, ఇది నిరుద్యోగులకు ఎంతో బాగుంటుందని సొనాల యువకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, ఇర్ల అభిలాష్, అఖిల్ , తుల హరీశ్, అభిలాష్, చిన్నయ్య , గౌతం రెడ్డి, కార్తీక్ రెడ్డి, సుగుణాకర్ తదితరులు ఉన్నారు.

# కాలనీ సమస్యల ను తిరుస్తున్న ఆదిత్య కండెస్కార్



**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ పట్టణం లో తన పౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకొని, పేదవారికి అండగా, క్రీడాకారులకు నగదు ప్రోత్సాహం, అన్న అనగానే నేనున్నాను అని భరోసానిస్తున్న ఆదిలాబాద్ సుపరిచితుడు ఆదిత్య కండెస్కార్. అదిలాబాద్ పట్టణంలో బల్దియ ఎన్నికల్లో వార్డ్ నెంబర్ మూడులో ఆయన సతీమణి అయిన నిశిద కండెస్కార్ ను బారి లోకి దింపారు. తను చేస్తున్న సేవా కార్యక్రమాలను కాలనీవాసులు గుర్తించి ఆయన సతీమణిని భారీ మెజార్టీతో గెలిపించారు. ఎన్నికల్లో కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం ఆదిత్య కండెస్కర్ ఇచ్చిన హామీలను అయన సక్రమంగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా జీడీసీ కాలనీలో ప్రధాన సమస్య నీటి కొరత వచ్చేది వేసవికాలం కావడంతో కాలనీ వాసులకు నీటి కొరత వస్తుందని, ఎటువంటి ఇబ్బందులు పడకుండా తన సొంత నిధులతో బోర్ వేయించారు. మరియు డీజీసీ కమిటీ హాల్ కి యాభై ఒక్కవేల రూపాయలు తన సొంత నిధులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఆదిలాబాద్ ఏమ్మెల్యే పాయల్ శంకర్ హాజరైయ్యారు. బోరు వాహానానికి ప్రత్యేక పూజ చేసి ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఆదిత్య కండెస్కర్ ను జీడీసీ కాలనీ వాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అభినందించారు.

# సేంద్రియ సేద్యం.. ఆరోగ్యానికి ఎంతో మేలు

**బోథ్, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** ప్రకృతి సేంద్రియ సాగుతో ఎంతో జరుగుతుందని ఏ ఈ ఓ శ్యాంసుందర్ రెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. ప్రకృతి సాగులో భాగంగా నిగిని గ్రామంలో అన్నదాతలకు ప్రకృతి సాగుపై అవగాహనను కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ పద్ధతిలో వ్యవసాయం చేయడం మూలంగా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా విషపూరిత రసాయనల అవశేషాలు లేని ఆహారం లభిస్తుందని తెలిపారు. సాంప్రదాయ సాగు వల్ల ప్రకృతికి ఎంతో మేలు జరగడమే కాకుండా మానవ మనగాడా అలాగే జీవన ప్రమాణము పెరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా భవిష్యత్తులో రసాయన ఎరువులకు చెల్లు చెప్పడం మూలంగా మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోష్ణ, సర్పంచ్, జాదవ్ పద్మా రవీందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పలు ఆలయాల్లో దొంగతనాలు చేసిన వ్యక్తుల అరెస్టు




**ఖానాపూర్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో కొద్ది రోజుల కిందట వివిధ ఆలయాల్లో దొంగతనం చేసిన దొంగలను పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి వివరాలను నిర్మల్ ఏఎస్పీ పత్తిపాక సాయికిరణ్ వెల్లడించారు ఖానాపూర్ మండలంలోని సేవ్యా నాయక్ తండలో జగదాంబ టెంపుల్ లో దొంగతనానికి పాల్పడిన ఐదుగురు వ్యక్తులను శుక్రవారం ఉదయం సత్తెనపల్లి గ్రామ శివారులో పట్టుకోవడం జరిగిందని మొత్తం ఆరుగురు దొంగలు ఉండగా అందులో నలుగురిని పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మరో ఇద్దరి నిందుతులను గురువారం రోజున నిర్మల్ టౌన్ పోలీసులు పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వివరాలలోకి వెళ్తే వారు మొత్తం ఆరుగురు వ్యక్తులు ఖానాపూర్ అలాగే నిర్మల్ జిల్లాలోని వివిధ ఆలయాలలో దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించటం జరిగిందని అన్నారు అనంతరం ఖానాపూర్ లోని సాయిబాబా టెంపుల్, పెద్దమ్మ తల్లి టెంపుల్, కొమురం భీం చౌరస్తాలోని వీరబ్రహ్మేంద్రస్వామి టెంపుల్, తర్లపాడు లోని ఓంకారేశ్వర టెంపుల్, అగ్గి మల్లన్న ఆలయం, మస్కాపూర్ గ్రామంలోని శివాలయం, మధురానగర్ లోని ఉగ్ర నరసింహ స్వామి గుడిలలో వారు చోరీకి పాల్పడ్డారని, హుండీ డబ్బులు, దేవుని పైన గల వెండి, ఇతర ఆభరణాలు దొంగలించారని ఏఎస్పీ సాయికిరణ్ వివరించారు నలుగురు వ్యక్తులను శుక్రవారం ఉదయం ఖానాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని పేర్కొన్నారు. కడెం మండలం గండిగోపాల్ పూర్ కు చెందిన గాదె రమేష్, కడెం మండలం ఉడుంపూర్ కు చెందిన దోసండ్ల శ్రీనివాస్, నిజామాబాదు జిల్లా ఎర్గట్ల మండలం గుమ్మర్యాల కు చెందిన నడిపి నరహరి, అదే గ్రామానికి చెందిన బొట్ల శంకర్, చీమల శ్రీకాంత్, బుర్రా లక్ష్మణ్ లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్టు తెలిపారు.